నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 12 సంచిక: 107 | శుక్రవారం, 13 సెప్టెంబర్ 2024 | పేజీలు - 5 | వెల : 3/-




# హైదరాబాదీలకు గుడ్ న్యూస్



హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగుతుందన్న విషయం తెలిసిందే. గణనాథులను వీక్షించేందుకు జంట నగరాల నుంచే కాకుండా తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రదేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై జరిగే నిమజ్జన వేడుకలను వీక్షించేందుకు వస్తుంటారు. అయితే పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. జంట నగరాల ప్రజలు రాత్రి వరకు నిమజ్జన వేడుకలను వీక్షించేందుకు వీలుగా ఎమ్ఎమ్‌టీఎస్ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 17, 18వ తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఉదయం 4 గంటల వరకు ఈ ప్రత్యేక రైళ్లు సేవలందించనున్నాయి. ఈ రైళ్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. హైదరాబాద్ నుంచి లింగంపల్లి వెళ్లే ట్రైన్ నెంబర్ జీహెచ్ఎల్-5 17వ తేదీ 23.10 గంటలకు బయలు దేరి లింగంపల్లికి 23.55 గంటలకు చేరుకుంటుంది. ఇక సికింద్రాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే జీహెచ్1 నెంబర్ రైలు 17వ తేదీ 23.50 గంటలకు బయలు దేరి అర్ధరాత్రి తర్వాత 00.20 గంటలకు చేరుకుంటుంది. లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా వెళ్లే జీఎల్ఎఫ్6 రైలు 18 తేదీన 00.10 గంటలకు బయలుదేరి 01.50 గంటలకు చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి లింగంపల్లి వెళ్లే జీహెచ్ఎల్2 రైలు 18 తేదీన 00.30 గంటలకు బయలుదేరి 01.20 గంటలకు చేరుకుంటుంది. లింగంపల్లి నుంచి హైదరాబాద్ వెళ్లే జీహెచ్ఎల్2 రైలు 18 తేదీన 01.50 గంటలకు బయలుదేరి 02.40 గంటలకు చేరుకుంటుంది. ఫలక్‌నుమా నుంచి సికింద్రాబాద్ వెళ్లే జీఎఫ్ఎస్7 రైలు 18 తేదీన 02.20 గంటలకు బయలుదేరి 03.00 గంటలకు చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే జీహెచ్ఎస్4 రైలు 18 తేదీన 03.30 గంటలకు బయలుదేరి 04.00 గంటలకు చేరుకుంటుంది.సికింద్రాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే జీహెచ్ఎస్4 రైలు 18 తేదీన 04.00 గంటలకు బయలుదేరి 04.40 గంటలకు చేరుకుంటుంది.

# ప్రపంచ ఆర్థిక సంక్షోభంలోనూ భారత్‌దే ముందడుగు



వాస్తవ తెలంగాణ న్యూస్ : రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధం చాలా దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. కానీ భారత్ మాత్రం ఈ విపత్కర పరిస్థితుల్లోనూ మెరుగ్గా రాణించింది. పలు దేశాలకు అండగా నిలుస్తూ.. ఆర్థికంగా స్థిరంగా కొనసాగుతోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత్.. స్థిరంగా ఉండేందుకు ప్రధాన కారణం దౌత్యపరమైన అవగాహన. యూరోపియన్ దేశాలకు రష్యా చమురు సరఫరాను నిలిపివేసిన తర్వాత.. ఇతర వనరులను వెతికే పనిలో పడ్డారు. దీని కారణంగా ప్రపంచ మార్కెట్‌లో చమురు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అలాగే చమురు ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీని ప్రభావం భారత్‌పై కూడా ప్రత్యక్షంగా పడింది. ద్రవ్యోల్బణం, దిగుమతుల సంక్షోభం ఏర్పడింది. దీనికి కారణంగా భారత్ తన చమురు సరఫరాలో 80 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దౌత్యం ద్వారా ఈ విపత్కర పరిస్థితుల్లో నిలదొక్కుకుంది. పాశ్చాత్య దేశాలతో తమ బంధాన్ని సమతుల్యం చేస్తూ భారతదేశం చమురును దిగుమతి చేయడం ప్రారంభించింది. ఫలితంగా ప్రపంచ సంక్షోభం ఉన్నప్పటికీ దేశ ప్రభుత్వం స్థిరంగా ఉంది. రష్యాపై వివిధ దేశాల నుంచి అనేక ఆంక్షలు ఉన్నప్పటికీ, భారతదేశం చౌకగా చమురును కొనుగోలు చేస్తూ వస్తోంది. ఇది భారతదేశ ఆర్థిక కోణాన్ని మరింతగా పెంచింది. దీని వల్ల దేశీయ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చమురు ధరలపై ప్రధానంగా ప్రభావం చూపింది. దీని కారణంగా చమురు ధరల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. ఈ పరిస్థితి భారతదేశానికి పెద్ద సవాలుగా మారింది. కానీ రష్యా నుంచి తక్కువ ధరకు చమురును కొనుగోలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఈ విపత్కర పరిస్థితిని అదుపులో ఉంచింది. దీని వల్లే దేశంలో చమురు ధరలు కంట్రోల్‌లో ఉన్నాయి. అలాగే పలు రాయితీల ద్వారా వినియోగదారులపై ద్రవ్యోల్బణం భారాన్ని తగ్గించింది మోదీ సర్కార్. ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఉన్నప్పటికీ.. ప్రధాని మోదీ ఏకాభిప్రాయం.. భారతదేశ ఖ్యాతిని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడటంలో దోహదపడింది. చమురు సరఫరా, ధరల నియంత్రణను అదుపులో ఉంచడం, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంలో ప్రభుత్వం అద్భుత విజయం సాధించిందనే చెప్పాలి.

# ఇక నైరుతి రుతుపవనాల ఉపసంహరణ..!




### అక్టోబర్ 15 నాటికి తిరోగమనం

ఈ నెల 19 నుంచి 25 మధ్య నైరుతి రుతుపవనాలు దేశం నుంచి తిరోగమించే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం గురువారం తెలిపింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ ఒకటిన కేరళను తాకుతాయి. జూలై 8 వరకు దేశవ్యాప్తంగా విస్తరిస్తుంటాయి. సెప్టెంబర్ నాటికి వాయువ్య భారతం నుంచి ఉప సంహరణ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 17 నుంచి తిరుగోమనం మొదలై.. అక్టోబర్ 15 నాటికి తిరుగుముఖం పడుతాయి. వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణకు వారం రెండోభాగంలో పరిస్థితులు అనుకూలంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ నాలుగు నెలల రుతుపవనాల సీజన్ ప్రారంభమైన జూన్ ఒకటి నుంచి దేశంలో 836.7 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. సాధారణం 772.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదైంది. వాయువ్య భారతంలో 4శాతం, మధ్య భారతంలో 19శాతం, దక్షిణ భారతంలో 25శాతం ఎక్కువ వర్షాపాతం రికార్డయ్యింది. రాబోయే రెండు రోజుల్లో రుతుపవనాలు బలహీనపడుతాయని వాతావరణశాఖ నిపుణులు తెలిపారు. తిరుగుముఖం పట్టిన రుతుపవనాలు గంగా మైదానం ద్వారా బంగాళాఖాతంలో ప్రవేశిస్తుంటాయి. ఈ క్రమంలో ఈశాన్యం నుంచి తిరోగమనం చెందడంతో వీటిని ఈశాన్య రుతుపవనాలుగా పేర్కొంటారు. వీటితో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలుంటాయని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగుస్తుందా



రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కాన్‌స్టాంటినోవ్‌స్కీ ప్యాలెస్‌లో భారత ప్రధాని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ మాస్కో పర్యటన సందర్భంగా కుదిరిన ఒప్పందాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మరోసారి కజాన్‌లో ప్రధాని మోదీ కోసం ఎదురు చూస్తున్నామన్నారు. అక్టోబరు 22న కజాన్‌లో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నాను." అని పుతిన్ అన్నారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ల ఈ సమావేశంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో తీసుకోవల్సిన అవకాశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అజిత్ దోవల్ ప్రధాని తరపున కృతజ్ఞతలు తెలిపారు. తన ఇటీవల ఉక్రెయిన్ పర్యటనకు సంబంధించిన సమాచారాన్ని పంచుకున్న నరేంద్ర మోదీ గురించి కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.%చీూ%% దోవల్ తనను వ్యక్తిగతంగా కలిసే అరుదైన అవకాశాన్ని కల్పించినందుకు రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. టెలిఫోన్ సంభాషణలో ప్రధాని చెప్పినట్లుగా, ఉక్రెయిన్ పర్యటన, జెలెన్స్కీతో సమావేశం గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని దోవల్ చెప్పారు. ప్రధాని మోదీ స్వయంగా వచ్చి దాని గురించి చెప్పాలనుకున్నారు. అనుహ్యంగా తాను రావల్సి వచ్చిందన్నారు. ఈ సంభాషణ క్లోజ్డ్ ఫార్మాట్‌లో జరిగింది. ఇద్దరు నాయకులు మాత్రమే ఉన్నారు. ప్రధానితో ఉన్నాను, ఈ సంభాషణకు నేనే సాక్షి అని దోవల్ పుతిన్‌కు వివరించారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం (సెప్టెంబర్ 12) ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం పెరుగుతున్న ప్రపంచ స్థాయి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని మరోసారి ప్రశంసించారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో భారత ఎన్ఎస్ఏ అజిత్ దోవల్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ భారత్‌ను ప్రశంసించారు.తమ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం ఊపందుకుందని, మరింత బలపడుతోందని రష్యా పుతిన్ స్పష్టం చేశారు. దాని గురించి మేము సంతోషంగా ఉన్నామన్నారు. భారతదేశం బలపడుతుండటం, దాని ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఈ విజయం సాధ్యమని పుతిన్ స్పష్టం చేశారు.

# వినాయక నిమజ్జనం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





కాప్రా, సెప్టెంబర్ 12 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ పరిధిలో ఎల్లా రెడ్డి గూడా లో సాయిబాబా గుడి మండప నిర్వాహకులు అద్వర్యం లో వినాయక నిమర్జనం ఊరేగింపు లో పాల్గొన్న లిఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారు ,లింగంపల్లి రామకృష్ణ గార,నాగశేషు ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,విట్టల్ నాయక్ ,శ్రీధర్ రెడ్డిమల్ల రెడ్డి ,బాబు ,పవన్ ,నాగరాజ్ యాదవ్ ,సుధాకర్ యాదవ్ ,కే నాగరాజ్ ,టీ సాయికుమార్ గౌడ్ ,జ్ఞేనశ్వర్ బాబు గౌడ్ సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కక్కిరేణి చేతన హరీష్



## -ఉప్పల్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్

ఉప్పల్, సెప్టెంబర్ 12 ( వాస్తవ తెలంగాణ ): భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం కుషాయిగూడలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ సభ్యత్వ నమోదు స్వీకరించారు. ఉప్పల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు చాలా ఉధృతంగా కొనసాగుతుందని మల్కాజ్గిరి పార్లమెంటులో సభ్యత్వ నమోదు పెద్దఎత్తున చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవసాని బాలచందర్, గోపాల్ గౌడ్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ ,బానోతు రమేష్ నాయక్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి ,సాదినేని గీత, కొండేరు స్రవంతి ,సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వరద బాధితులకు ఖమ్మం మిత్రులు మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ





హైదరాబాద్, సెప్టెంబర్ 12( వాస్తవ తెలంగాణ ): ఖమ్మం వరద బాధితులకు అండగా ఖమ్మం మిత్రులు, సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేకరించిన నిత్యవసర సరుకులను గురువారం ఖమ్మం లో పంపిణీ చేశారు. ఖమ్మం కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిర్వాసితులైన బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ కిట్లను శాసనమండలి సభ్యుడు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం చేతులమీదుగా అందజేశారు. వరదల కారణంగా నిరాశ్రయులైన విద్యార్థి అబ్బాస్ కు ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్వర్ పాష, సైదా%శ్రీ% ,ఖమ్మం మిత్రులు ఎం నరసయ్య, సిహెచ్ వీరా రెడ్డి ,కే వెంకటేశ్వర్లు ,జయ-పాల్ రెడ్డి సురేష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

**-గాయపడ్డ వ్యక్తిని పరామర్శించడానికి వచ్చి రాజకీయ విమర్శలు చెయ్యడం హరీష్ రావుకు తగదు**

**-మా సహనాన్ని పరీక్షిస్తే దీటుగా సమాధానం ఇస్తాం**

**గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: ఖమ్మంలో జరిగిన సంఘటనను మాజీ మంత్రి హరీష్ రావు గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ పర్యటనలో కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను గుండాలని విమర్శించి మాట్లాడడం సరికాదని మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింగారావు అన్నారు. పరామర్శించడానికి వచ్చి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. టిపిసిసి మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ కార్యకర్త గాయపడ్డ వ్యక్తిని పరామర్శించి వెళ్లడం మానీ కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడం సరికాదని అయన మాట్లాడిన మాటలలో విలువలు ఇచ్చుపుచ్చుకోవాలని అన్నారు. సోలపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయని, అది పటాన్చెరు వచ్చినప్పుడల్లా ఏదో విమర్శలు చేయడం ఆనవాయితీగా మారిందని, తీరు మార్చుకోవాలని లేదంటే పరాభవం తప్పదని హెచ్చరించారు. పరామర్శకు వచ్చినప్పుడు వారి బాగోగులు చూడాల్సింది పోయి, కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శించడం సరైన పద్ధతి కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఓపికతో ఉండాలని సూచించారని అందుకే మేము సహనంతో ఉన్నామని ఇది మా చేతకానితనంగా తీసుకోవద్దని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు ,జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,జిన్నారం పార్టీ అధ్యక్షులు వడ్డే క్రిష్ణ ,మద్ది వీరారెడ్డి,ఎం నరేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గోవర్ధన్ గౌడ్, రామ్ రెడ్డి ,విజయ్ కుమార్, బాలు గౌడ్,కిష్టగౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణపురి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పబ్బతి శేఖర్ రెడ్డి





చిలుకానగర్, సెప్టెంబర్ 12 ( వాస్తవ తెలంగాణ ): చిలుకా నగర్ డివిజన్ లోని వెస్ట్ కళ్యాణ్ పురి లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు నరేష్ కుమార్ గౌడ్, మధు సుదన్ ముదిరాజ్, సుధాకర్, రాముగౌడ్, మధుబాబు ల ఆధ్వర్యంలో గణపతి పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పబ్బతి శేఖర్ రెడ్డి, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు అలర్ట్ టెట్ వివరాల్లో తప్పుల సవరణకు నేడు, రేపు అవకాశం




హైదరాబాద్, సెప్టెంబర్ 12: తెలంగాణ డీఎస్సీ-2024 పరీక్ష రాసిన అభ్యర్థులు గతంలో ఎంటర్ చేసిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)లో వివరాల్లో ఏవైనా తప్పులుంటే సవరించుకోవాలని పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. డీఎస్సీ తుది మార్కులు ప్రకటనకు ఆయ-త్తమవుతున్న విద్యాశాఖ ఈ మేరకు అభ్యర్థులకు అవకాశం ఇచ్చింది. అందుకు సెప్టెంబర్ 12, 13 తేదీల్లో అవకాశం ఇస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇదే చివరి అవకాశమని, అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు టెట్ వివరాలను సవరించుకోవచ్చని తెలిపారు. కాగా తెలంగాణ టెట్ 2024 ఫలితాలు జూన్ 12 విడుదలైన సంగతి తెలిసిందే. మే 20 నుంచి జూన్ 2 వరకు జరిగిన ఈ పరీక్షలు జరిగాయి. అయితే అప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడటంతో దరఖాస్తు ప్రక్రియ కూడా కొనసాగుతూ ఉంది. తాజాగా డీఎస్సీ తుది కీ విడుదలవడంతో త్వరలోనే ఫలితాలు కూడా ప్రకటించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. అయితే టెట్ పరీక్ష అనంతరం వచ్చిన మార్కులను డీఎస్సీ దరఖాస్తులో నమోదు చేయలేదని కొందరు, మార్కులు, హాల్‌టికెట్, సబ్జెక్ట్ ఎంట్రీ వంటి పలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో తప్పులు దొర్లాయని మరికొందరు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంకి చేరుకుని సవరణకు అవకాశం ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన విద్యాశాఖ రెండు రోజులపాటు టెట్ వివరాల నమోదుకు అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజు ఉదయం 10 గంటల నుంచి డీఎస్సీ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ప్రారంభంకానుంది. అభ్యర్థులు ఈ అవకాశం సద్వినియోగ పరచుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. ఇదిలా ఉంటే మరో వారం రోజుల్లో డీఎస్సీ ఫలితాలు కూడా వెల్లడి కానున్నాయి. ఈ క్రమంలో డీఎస్సీ మార్కులకు టెట్ మార్కులను కలిపి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ ముగిస్తే టెట్ మార్కుల అప్‌డేట్ చేసేందుకు ఇక అవకాశం ఇండదు. దీంతో తప్పుల సవరణకు మరో అవకాశం ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ ముందుకొచ్చింది. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేసిన తర్వాత 1:3 నిష్పత్తిలో మెరిట్ లిస్టు ప్రకటిస్తారు. వారందరికీ డీఈవోలు ధ్రువపత్రాల పరిశీలన జరుపుతారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**-వాటర్, వర్క్స్ ఎండీని కలిసిన పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ సెప్టెంబర్ 12( వాస్తవ తెలంగాణ న్యూస్ ): ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ భగాయత్ కాలనీవాసులతో కలిసి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని కలిసి భూగర్భ డ్రైనేజీ సమస్యల గురించి చర్చించారు.రామంతాపూర్ భగాయత్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కోరారు. రామంతాపూర్ లోని రామిరెడ్డి నగర్ నుంచి ఉప్పల్ నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్ లైన్ ను సూపర్ సక్కర్ తో శుభ్రం చేయాలని కోరారు. త్వరలోనే పనులను చేపట్టనున్నట్టుగా అశోక్ రెడ్డి తెలిపారు..కాప్రా సర్కిల్ లోని కాలనీలలోకి జవహర్ నగర్ కార్పొరేషన్ కాలనీల లో నుంచి వచ్చే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ మూడు సమస్యలను అతి త్వరలోనే పరిష్కారం చేసేందుకు కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు అశోక్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ గారు ,కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారు ,రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తావీడబోయిన గిరిబాబు గారు ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,రామంతాపూర్ బగాయత్ బాలకృష్ణ నగర్ వాసులు నాగామల్లయ్య ,వేణుగోపాల్ చారి ,ఖాసీం ,ముసిముకల సైదయ్య

# యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర విస్తృత సమావేశాలకి బయలుదేరిన నిజామాబాద్ యుఎస్ఎఫ్ఐ బృందం

ఆర్మూర్ సెప్టెంబర్ 12, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి సావన్ కుమార్: తెలంగాణ రాష్ట్ర విస్తృత సమావేశాలు కరీంనగర్ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా 300 మంది డెలిగేట్స్ హాజరవు-తున్నారు. మూడు రోజులపాటు జరిగే సమావేశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పిస్తూ విద్యా ప్రైవేటీకరణ కార్పోరేటీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థి ఉద్యమ భవిష్యత్తు కార్యచరణని రూపొందించుకొని ఉద్యమించేందుకు ఉంటాయని యు ఎస్ ఎఫ ఐ జిల్లా నాయకత్వం వెల్లడించింది. ఈ సమావేశానికి నిజాంబాద్ జిల్లా నుంచి 15 మంది నాయకత్వం హాజరు కావడం జరిగింది



# శాంతినికేతన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**-62 వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న శాంతినికేతన్ అసోసియేషన్**

ఆర్మూర్ సెప్టెంబర్ 12, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ సావన్ కుమార్ : ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్ లో గల శాంతినికేతన్ అసోసియేషన్ గణేష్ మండపం1962 లో స్థాపించడం జరిగింది. ఇప్పటికీ 62 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా శాంతినికేతన్ య-ూత్ సభ్యులు, ఆడపడుచులు చిన్న పెద్ద అని తారతమ్యం లేకుండా ఆ వినాయకునికి ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా హారతులు ఇచ్చి మంత్రోత్సవాలతో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ వినాయకునికి కోరుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వందల సంఖ్యలో పాల్గొని శ్రీ వినాయకుని సన్నిధానంలో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు చంకు శ్రీనివాస్ ముదిరాజ్ మూడు గుళ్ళు ఆలయ అన్నదాన సత్రం నిర్మాణం కోసం 1 లక్ష రూపాయలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారి చేతుల మీదుగా మూడు గుళ్ళు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జి ఎన్ వి సతీష్ కుమార్ బి కే శ్రీనివాస్ పిట్టల శ్రీనివాస్ సంతోష్ వినోద్ యాదవ్ పంజా శ్రీనివాస్ యాదవ్ ఆగమయ్య, సంపత్ గౌడ్, సయ్యద్ మబ్బు, ఫరూక్, మంద భాస్కర్, బాలరాజు యాదవ్, మూడు గుళ్ళు ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ పర్ష ఈశ్వర్ యాదవ్, కావలి ఈశ్వర్ యాదవ్. కోశాధికారి బళ్ళారి అశోక్ ముదిరాజ్ సబ్యులు పూల పల్లి సుందర్ యాదవ్. . ఆకుల



అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టల్ హెడ్ కుక్ నైట్ వాచ్ ఉమెన్ ల ఇంటర్వ్యూలు పూర్తి



ఆర్మూర్ సెప్టెంబర్ 12, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ. సావన్ కుమార్

ఆర్మూర్ పట్టణంలోని మోడల్ స్కూల్ హాస్టల్ లో హెడ్ కుక్ మరియు నైట్ వాచ్ ఉమెన్ గా పనిచేయుటకు దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం రోజున తాసిల్దార్ , ఎంపీడీవో ఎంఈఓ ముగ్గురు అధికారుల కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి రిపోర్టును జిల్లా అధికారులకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గజానంద్ ,ఎంపీడీవో సాయిరాం , ఎంఈఓ రాజ

# విద్యానగర్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 12 (వాస్తవ తెలంగాణ న్యూస్) :పలు చోట్ల వినాయక విగ్రహాలు నెలకొల్పిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ విద్యానగర్ లో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. విద్యానగర్ లో నవత ట్రాన్స్‌పోర్ట్ పక్క సందులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద గురువారం నాడు నిర్వహించిన కుంకుమ పూజలో ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా || తన్నీరు శ్రీలత డా || తన్నీరు రామ్ ప్రసాద్ బేబి తన్నీరు షర్మిల పద్మిణి కూచిపుడి నృత్యకారిణి, డాక్టర్ శ్రీలత, నరేష్ రెడ్డి, పిశిక వీరయ్య, ముప్పారపు విద్యాసాగర్, కస్తూరి రమేష్, ముప్పారపు బాబూరావు, దాసరి రమేష్, బీరెల్లి శేషిరెడ్డి, అర్రూరి నరేష్, పిల్లుట్ల రవి, నారగాని శ్రీనివాస్, సామా నవీన్ రెడ్డి, బొబ్బ కుశలవ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు



వాస్తవ తెలంగాణ కోదాడ: కోదాడ సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ ఆధ్వర్యంలో కాలేజీ క్యాంపస్ లలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. గత ఆరు రోజులుగా విద్యార్థిని, విద్యార్థులు వైభవంగా పూజలు నిర్వహించారు. గురువారం కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విగ్రహాలను మట్టపల్లిలో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పట్టణంలో గణేష్ శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేవతల వేషధారణ లో శోభాయాత్ర లో పలు సాంస్కృతిక నృత్యాల ప్రదర్శన చేశారు. కోలాటాలు, ఇతర నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. అంతేకాక శోభాయాత్ర లో పలు సామాజిక రుగ్మతలు, అంశాల పై ప్ల కార్డులు ప్రదర్శిస్తూ వాటిపై ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం చేసారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ, క్యాంపస్ ఇన్చార్జులు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత అంబులెన్స్ వాహనం సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజ్గిరి ప్రజలకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దుండిగల్ లో ఉన్న అరుంధతి హాస్పిటల్ వరకు ప్రవేశపెట్టిన ఉచిత అంబులెన్స్ సర్వీస్ మరియు ఉచిత వైద్య సేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్లు మేకల సునీత రామ యాదవ్, మరియు కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అన్నారు. గురువారం మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో మల్కాజ్గిరి ప్రజలకు ఇచ్చిన హామీని నె-రవేర్చారన్నారు. దుండిగల్ లో ఉన్న అరుంధతి హాస్పిటల్కు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో మల్కాజిగిరి ప్రజలు అక్కడికి వెళ్లి ఉచితంగా వైద్య సేవలు చేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవం రోజు మల్కాజిగిరి ప్రజల కోసం ఉచితంగా అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అందుకోసం మల్కాజ్గిరి ప్రజల కోసం వారంలో నాలుగు రోజులు మల్కాజ్గిరి నుండి అరుంధతి హాస్పిటల్ కు వెళ్లడానికి అంబులెన్స్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రెండు రూట్లుగా రూట్ మ్యాప్ ను వారు గురువారం విడుదల చేశారు. మొదటి రూట్ మ్యాప్ సోమవారం మరియు గురువారం మల్కాజ్గిరి నుంచి అరుంధతి హాస్పిటల్ కు అంబులెన్స్ వెళ్లే రూట్ మ్యాప్ వివరాలు సోమవారం ఉదయం 8 గంటలకు మల్కాజ్గిరి గాంధీ పార్క్ గాంధీ పార్క్, 8.15 కి మల్కాజ్గిరి ఎక్స్ రోడ్, 8:30 పోలీస్ స్టేషన్ రోడ్డు మీదుగా 8:30 కి ఎస్పీ నగర్ ,9 గంటలకి ఉప్పరిగూడ, 9.15 గంటలకు ఆర్టీసీ కాలనీ, 9:30 కి మౌలాలి కమాన్, 9. 45 కి సంతోషిమా నగర్ ,10 గంటలకు కాకతీయ నగర్, 10:15 పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వాయుపురి, 10.30 కి జీకే కాలనీ, 10:45 కి ఆర్కేపురం ఆశా ఆఫీసర్స్ కాలనీ, 11 గంటలకు భవాన్స్ కళాశాల, 11 .15 నిమిషాలకు యాప్రాల్ బస్టాండ్, 11:30 కు కౌకూర్, 11 45 నిమిషాలకు బటన్ తుర్కపల్లి మీదుగా దుండిగల్ లో ఉన్న అరుంధతి హాస్పిటల్ కు రోగులను ఎక్కించుకొని తీసుకు వెళుతుందన్నారు సాధ్యమైనంత తొందరగా అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరిగి మళ్లీ ఎవరిని ఎక్కడ ఎక్కించుకున్న స్థానాల్లో వారిని అంబులెన్స్ దించుకుంటూ వెళ్తుందని తెలిపారు. 2 వ రూట్ మ్యాప్ వివరాలు ,మంగళవారం, శుక్రవారం 8 గంటలకు సాయి నగర్ చౌరస్తాలోని షికారి మల్లయ్య గార్డెన్, 8.15 గంటలకు ఇందిరా నెహ్రూ నగర్, 8.30 గంటలకు దయానందనగర్, 8.45 గంటలకు ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్, 9 గంటలకు కృపా కాంప్లెక్స్, 9:15 నిమిషాలకు వినాయక్ నగర్ ఎక్స్ రోడ్, 9:30 కు ఓల్డ్ పోలీస్ స్టేషన్ నేరేడ్మెట్, 9:45 నిమిషాలకు నేరేడ్మెట్ జీకే కాలనీ సికింద్రాబాద్ సెంట్రల్, 10 గంటలకు ఆర్కేపురం బ్రిడ్జి ఆశా ఆఫీసర్స్ కాలనీ, 10.15 గంటలకు అల్వాల్ ఎక్స్ రోడ్, 10.30 ఓల్డ్ ఆల్వాల్, 10.45 గంటలకు ఇందిరాగాంధీ విగ్రహం, 11 గంటలకు అంబేద్కర్ నగర్ మరియు శివనగర్ మీదుగా 11 .10 నిమిషాలకు అరుంధతి హాస్పిటల్ కి చేరుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని మల్కాజిగిరి సర్కిల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ , జీకే హనుమంతరావు, భాగ్యానందరావు, ఉపేందర్ రెడ్డి, తుపాకుల జనార్ధన్, సిద్ధి రాములు, శ్రీరాములు యాదవ్ తదితరులు ఉన్నారు

# ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి





**టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్,**

టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

సూర్యాపేట: ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులను తెలంగాణ ప్రైవేట్ ఆధ్వర్యంలో జె. నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దశాబ్ద కాలం పైగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నరసింహారావు గారు మరియు రాంబాబు గారు శ్రీ స్వామి నారాయణ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాల ప్రిన్సిపల్ %జన%. శ్రీనివాస్ ఆనంద్ గారిని 20 సంవత్సరాల నుంచి విద్యా రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తున్నందుకు గాను ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బందిని కార్మికులుగా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు, భీమా, ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్., గ్రాట్యుటీ వంటి సదుపాయాలు కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సూచించారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల పేద కుటుంబాల నేపథ్యాన్ని గుర్తించి, వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు, వంటి పథకాల్లో సముచితమొన స్థానం ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా అన్ని హక్కులు అందడం సులభమని చెప్పారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంవెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, అలాగే కనీస వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎల్.ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నర్సింహరావు, రాష్ట్ర నాయకులువిజయ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం, రాంబాబు, ఉయ్యాల నర్సయ్య, దోసపాటి వీరయ్య, నాగమణి, శ్రీనివాస్,సోమరాజు, సైదిబాబు, ,దుర్వాసు,డాక్టర్ పృథ్వీరాజ్, ,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనితా క్లబ్ అధ్వర్యంలో ఖమ్మం వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 12 (వాస్తవ తెలంగాణ న్యూస్) :ఇటీవల కురిసిన వర్షాలతో వరదలు రావడంతో సర్వం కోల్పోయిన ఖమ్మం జిల్లా వాసులకు సూర్యాపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పసుపర్తి జ్యోతి తెలిపారు గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి ఇంటర్నేషనల్ కార్యాలయం నుండి ఖమ్మం నిత్యవసర సరుకుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం వరద బాధితులకు సహాయార్థం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బియ్యము, నిత్యవసర సరుకులు, పిండి వంటలు,పండ్లు, బ్రెడ్లు, సబ్బులు, వాటర్ బాటిల్స్ 500 ప్యాకెట్ల పులిహోర ప్యాకెట్లు,చీరలు, దుప్పట్లు, టవల్స్, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పలకలు, ప్యాడ్లు పంపిణీ చేయడం కొరకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. అడగగానే సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాచర్ల లక్ష్మి, ఐపిసి గుండా ఉపేందర్ గుడుగుంట్ల విద్యాసాగర్ ఆర్ సి గుండా సుధా మాధురి, మిట్టపల్లి రమేష్ యూత్ క్లబ్ అధ్యక్షులు మాడుగుల



మణికంఠ, వనిత క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ తెల్లాకుల శ్రీదేవి జెడ్ సి పసుపర్తి కృష్ణమూర్తి తేలుకుంట్ల వెంకన్న ఫాస్ట్ ప్రెసిడెంట్ చల్లా భారతి వాసవి వనిత గ్రూప్ సభ్యులు మేకప్ పద్మజ, నీలా ఉమా రాణి పాలవరపు భవాని, పొదుగంటి లీల సెక్రటరీ విజయ ట్రేజరర్ నల్లపాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. గురువారం శంకర్పల్లి మున్సిపల్ పరిధి విఠలేశ్వర ఆలయంలో కొలువుదీరిన గణేశునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గజనాధుడి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం పూర్తిగా పండగ వాతావరణాన్ని తలపించింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# రోటరీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

ఆర్మూర్ సెప్టెంబర్ 12, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ సావన్ కుమార్ :ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఉన్నత పా-





ఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎడు మండలాల 20 మంది విశిష్ట సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రజనీష్ కిరాడ్,కార్యదర్శి రాస ఆనంద్, ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ నిర్వహించిన ప్రాజెక్ట్ చైర్మన్లు విజయ సారథి,పుష్పాకర్ రావు,చౌటీ లైంబద్రి, కాంతి గంగారెడ్డి లు పాల్గొని, జ్యోతి ప్రజ్వలనగావించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ఉపన్యాసంలో సభాధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో ఉత్తమ సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ దేశాన్ని సమాజాన్ని కొన్ని కోట్ల క్షణాలు కాపాడే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా మరింత కృషి చేయాలని ఈ అవార్డు మీలో మరింత రెట్టింపు ఉత్సాహాన్ని పెంచాలని ఈ ఉత్తమ టీచర్ అవార్డును అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా గడ్డం చరణ్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసయ్య, ఖాందేశ్ సత్యం, విద్యా గోపికృష్ణ, లక్ష్మీనారాయణ, సురేష్, నరేష్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంధర్ ,వన్నెల దేవి రాము,సన్మాన గ్రహీతలు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్ట్ తీర్పు కు హర్షం వ్యక్తం చేసిన: జిల్లా సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్



**ఫలించిన జాజుల పోరాటం**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బీసీ కుల గణన చేపట్టాలంటూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించింది. కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు.. 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయం తెలియజేశారు. తదుపరి తీర్పును 3 నెలలకు వాయిదా వేసింది. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ పిటిషన్ వేశారు. బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయవద్దని స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిని విచారించిన కోర్టు తీర్పును 3 నెలలకు వాయిదా వేసిందని అన్నారు

# సర్టిఫికెట్ కోర్స్ వలన ఆర్థిక అభివృద్ధి

**జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్ మరియు వ్యవసాయ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పధక పంపిణీ దారుల డిప్లమో కోర్సులో భాగంగా 48 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణలో నేర్చుకున్నటువంటి అంశాల మీద నేడు తుది పరీక్ష కృషి జ్ఞిన కేంద్రం తునికి కౌడిపల్లి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన మరియు పురుగు మందులు అమ్మేటువంటి డీలర్లు వ్యవసాయంలోని విత్తన దశ నుండి పంటకోత వరకు వివిధ దశల్లో వివిధ పంటల్లో చీడపీడ నివారణకు ఉపయోగించు పురుగు మరియు తెగుళ్ల మందుల మోతాదు తో పాటు ఏ విధంగా వాడాలో ఈ శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో తమ షాపుల వద్దకు వచ్చేటువంటి రైతులకు తర్ఫీదు ఇచ్చే విధంగా విత్తన డీలర్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.

శిక్షణానంతరం సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని, రైతులు మోతాదుకు మించి పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల రైతుల పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా వాతావరణము నీరు కాలుష్యం అవడంతో పాటు పిచికారి చేసేటువంటి రైతుకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తున నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిత్యం రైతులు క్షేత్రస్థాయిలో విత్తన మరియు పురుగుమందుల కోసం డీలర్ల ను సంప్రదిస్తున్న నేపథ్యంలో పురుగుమందుల వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి వివిధ సాంకేతిక పద్ధతులను విత్తనం నుండి పంట కోత వరకు వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ఎరువుల డీలర్లకు 48 వారాలపాటు శిక్షణ ఇచ్చి వారికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్



అందజేయడం జరుగుతుంది ఇది కేవలం ఎరువులు పురుగుమందుల డీలర్ల కే కాకుండా యువ రైతులకు కూడా సువర్ణ అవకాశం ఈ డిప్లమో కోర్సు చేసిన యువ రైతులకు సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంది ఈ సర్టిఫికేట్ ఆధారంగా ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను నెలకొల్పుకొని గ్రామస్థాయిలో ఆర్థిక అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప మేనేజ్ కన్సల్టెంట్, శ్రీ మతి సుధారాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు ,సుమతి వ్యవసాయ అధికారి రాష్ట్ర శిక్షణ కార్యాలయం , పుణ్య వతి కౌడిపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారులు స్వప్న, రాజ్ నారాయణ, డైసీ ఫెసిలిటేటర్లు అమరేశ్ కుమార్ ,నరేంద్ర ఎరువుల డీలర్ల లు పాల్గోన్నారు.

# గణేష్ నిమజ్జనాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు డి.ఎస్.పి.వెంకట్ రెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని వినాయక నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన తూప్రాన్ డిఎస్పి సోమా వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులకు మున్సిపల్ అధికారులకు, రెవెన్యూ సిబ్బందికి తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సూచించారు. తూప్రాన్ పట్టణ మండల పరిదిలో చెరువులు , కు%శీ%టలలో నిమజ్జనం చేస్తున్న సమయంలో గజ ఈతగాల్లు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. చెరువులు చాలా లోతుగా ఉన్నందున తూప్రాన్ పెద్ద చెరువు చాలలోతు ఉన్నందున నిమజ్జన%శీ% సమయంలో మండపాల నిర్వాహకులు సరైన జాగ్రత్తలు వహించాలని , చెరువుల వద్ద గజ ఈతగాళ్ళు అవసరమని అందుకు తగిన ఏర్పాట్లను ముందుగా ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసుల సమన్వయంతో మండలంలో గణేష్ నిమజ్జనల వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రంగాకృష్ణ , ఎస్సై శివానందం , తాసిల్దార్ విజయలక్ష్మి , మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ , మామిడ్ల కృష్ణ , వైస్ చైర్మన్ నందల శ్రీనివాస్ , చింత రవీందర్ రెడ్డి , పల్లెర్ల రవి , శ్రీశైలం గౌడ్ , కుమ్మరి రఘుపతి , ఉమర్ , అనిల్ , మేనేజర్ రఘు, కౌన్సిలర్ లు ,నాయకులు తదితరులు , పాల్గొన్నారు

# కూచిపూడి, రెడ్ల కుంట గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 500మంది వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

వాస్తవ తెలంగాణ కోదాడ : వరద బాధితులకురెడ్ల కుంట గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీచేయడం బజరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ వంగవీటి శ్రీనివాస్ రావు ఓరుగంటి పురుషోత్తం జల్లా జనార్దన్ సంపెటె భాగ్యరాజ్ ఏలేటి వెంకటేశ్వర రెడ్డి గాదరి పుల్లారావు శెట్టి కిరణ్ పెద్ద కొండ గంగయ్య ఎడ్లపల్లి జిల్లా నర్సింగరావు అరుణ స్వాతి గోపి, చింతకుంట్ల సతీష్ కుమార్



మొదలగువారు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్న నాయకులు, అధికారులు



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి పట్టణ కేంద్రంలో వినాయక నిమర్జనం ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, చైర్మన్, కౌన్సిలర్లు, ఈ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శంకర్పల్లి మున్సిపాలిటీ వ్యాప్తంగా జరుగుతున్న నిమర్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో ఉన్నటువంటి మూసి వాగు పరిశీలించి పత్తేపురం బ్రిడ్జి వద్ద విగ్రహాలని దృష్టిలో పెట్టుకొని భారీ క్రేన్లు ఏర్పాటు చేస్తామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా నిమర్జనంలో ప్రజలు భక్తి భావంతో శోభయాత్ర జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి, డిఈ, ఏఈ, వార్డు కౌన్సిలర్ రాములు, నాయకులు కాశెట్టి చంద్ర మోహన్, యాదయ్య, యాదిరెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల భరోసా

**మండల అధ్యక్షులు నత్తి దశరథ్**

చౌట కుర్,వాస్తవ తెలంగాణ ప్రతినిధి న్యూస్ కృష్ణ కాంత్: సంగారెడ్డి జిల్లాలోని చోట కుర్ మండలంలోని శివంపేట్ బొమ్మరిడి గూడెం గ్రామాల్లో గురువారం రోజున లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశాలతో చౌట కుర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ నేరుగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం పేద ప్రజలు వైద్యం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది దరఖాస్తు చేసుకున్న అందరికీ పార్టీలకతీతంగా సిఎంఆర్ఎఫ్ అందజేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఈశ్వర్ గౌడ్, రఘునాయక్,



మాజీ ఎంపిటిసి, కిరణ్ గౌడ్, గ్రామ అధ్యక్షులు, మల్లికార్జున్ గౌడ్, డబ్బి మల్లేశం, గణపతి, సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈగా శంకర్.

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ (ట్రాన్స్‌కో) సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ)గా శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్‌లో ఎస్ ఈగా విధులు నిర్వహించిన జానకీరాములు ఉద్యోగ విరమణ చేయగా ఆయన స్థానంలో శంకర్‌ను బదిలీ చేయగా ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ శంకర్‌ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ నాయకులు ఓరం సత్యనారాయణ, ఉప్పర నర్సింగ్, అశోక్, రమేష్, రాజేశ్వర్, నాగరాజు, శేఖర్, శ్రీకాంత్, చంద్రమౌళి, కనకయ్య , రత్నం, రాములు , బాలకృష్ణ తదితరులు కలిసి పూలమాలతో సన్మానించారు. అనంతరం ఎస్ ఈ శంకర్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని... ప్రజలకు, ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ంటానని... ఎవరైనా తమ సమస్యలు ఉంటే తనకు నేరుగా తెలియజేవచ్చని పేర్కొన్నారు.



# ర్యాలమడుగు గ్రామంలో ఘనంగా గణపతి నిమజ్జోత్సవం

మంజీరా యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిష్టించి ఐదు రోజులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి గుర్రపు బొమ్మల బండి పైన గణనాథుని ఊరేగింపడం జరిగింది.

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో వినాయక శోభయాత్ర ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి గణేష్ మండలి సభ్యులు వీడ్కోలు పలికారు. వెళ్లిరా గణపయ్యా అంటూ సంబరాలు చేస్తూ సాగనంపారు. బుధవారం రాత్రి గణేష్ నిమజ్జన కార్యక్రమం శ్రీ సాయి గణేష్ మండలి, మంజీరా యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 5 రోజులు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథుని నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేసారు. ట్రాక్టర్ పై వినాయకుడిని ఊరేగించి బాణాసంచ కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో వినాయకుడిని ఊరేగించారు. అనంతరం గ్రామ శివారులోని పసుపులేరులో గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశా-



రు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు శ్రీశైలం, రాజు,కేశవ్ రెడ్డి , నిఖిల్ గౌడ్ , వంశీ, వేణు రెడ్డి , అశోక్, ఉదయ్, సిద్దార్థ్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, యశ్వంత్ రెడ్డి, రవి, కార్తీక్, శివసాయి, మహేష్, అలీం, విక్రమ్, గోపాల్, యోగి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ పరిధిలో ఉన్నఎస్సీ కార్పొరేషన్

ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్నగరిగరి ప్రీతంని తన ఆఫీసు వద్ద కలిసి ఆయనతో మాట్లాడుతూ గ్రామం మండలం జిల్లా కమిటీలు మొదలు చేయడం జరిగింది అలాగే ఈ నెల ఆఖరిలోగా జిల్లా స్థాయి పూర్తి కమిటీలక కంప్లీట్ చేస్తానని చెప్పి అలాగే దళితుల కష్టనష్టాల గురించి వివరించడం జరిగింది. అనంతరం శాలువాతో సన్మానించి బొకే అందించిన ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్టిక్ చైర్మన్ బోడ స్వామిఈ కార్యక్రమంలో నార్కట్పల్లి ఎస్సి విభాగం మండల అధ్యక్షులు గద్దపాటి రమేష్ నల్గొండ జిల్లా ట్రెజరర్ మేడి శ్రీను మేడి మహేష్ మోషేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# అమ్మ మాటే లక్ష్యంగా. యువకుడి అరుదైన కృషి.

**ఒకేసారి నాలుగు గిన్నిస్ రికార్డులను సొంతం**



కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు మన పెద్దలు. ఎనలేని పట్టుదల, మడమతిప్పని సాధన.. వెరసి ఒకేసారి నాలుగు గిన్నీస్ రికార్డులను సొంతం చేసుకుని ప్రపంచ గుర్తింపు పొందాడు ఓ యువకుడు. ప్రపంచం నిన్ను గుర్తించేలా చేయ్.. అన్న అమ్మ మాటను నిజం చేసి శభాష్ అనిపించుకుంటున్నాడు. యాదాద్రి జిల్లా అడ్డగూడూరుకు చెందిన సత్తెయ్య, మల్లమ్మలకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూ కూలీనాలీతో జీవనం గడుపుతున్నారు. వీరి కొడుకు క్రాంతి.. చదువుల్లో చురుకుగా వుంటూనే మ్యాజిక్ నేర్చుకున్నాడు. పేదరికం అడ్డొచ్చినా.. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ చదువుకుంటూనే సాహస విన్యాసాలు సాధన చేయడం ఆరంభించాడు. ఒకరోజు సరదాగా వీధిలో చిన్నపిల్లల ముందు.. మ్యాజిక్ ప్రదర్శన ఇస్తుంటే.. తల్లి మల్లమ్మ చూసి ఇలా చిన్న ప్రదర్శనలు కావు.. ప్రపంచం గుర్తించేలా చేయ్ అన్న మాటలు క్రాంతిలో పట్టుదలను పెంచాయి. ఏం చేస్తే ప్రపంచ గుర్తింపు పొందవచ్చో మూడేళ్లు కృషి చేసి, పదేళ్లు సాధన చేశాడు. ఇప్పటి వరకు 300లకు పైగా జాతీయ, అంతర్జాతీయ టీవీ ఛానెళ్లలో ప్రదర్శనలిచ్చాడు. ఈ మ్యాజిక్ షోలను చూసి గిన్నిస్ బుక్‌రికార్డు వారు క్రాంతికి ఆహ్వానం పంపారు. ఒకేసారి పది గిన్నిస్ బుక్ రికార్డుల కోసం ప్రయత్నించి.. నాలుగు గిన్నిస్ బుక్ రికార్డులను కైవసం చేసుకున్నాడు.

# రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి

**నేషనల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి.**
**ఈనెల -28 తేదీన నేషనల్ లోక్ అదాలత్ మెదక్, కోర్టు ప్రాంగణాలలో నిర్వహణ**
**ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు సహకరించాలి**
**కోర్టు ప్రాంగణము, మెదక్ లో ఇన్సూరెన్సు స్టాండింగ్ కౌన్సిల్స్, బ్యాంకు, చిట్ఫండ్స్ కౌన్సిల్స్ మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్ తో సమావేశం**
**ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ శ్రీమతి లక్ష్మీ శారద**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: గురువారం గౌరవ ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ శ్రీమతి %ూ%.లక్ష్మీ శారద కోర్టు ప్రాంగణము, మెదక్ లో ఇన్సూరెన్సు స్టాండింగ్ కౌన్సిల్స్, బ్యాంకు, చిట్ఫండ్స్ కౌన్సిల్స్ మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్ తో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ తేది: 28.09.2024 రోజున జిల్లా కోర్ట్ ప్రాంగణం, మెదక్ నందు మరియు నర్సాపూర్ కోర్టు నందు నిర్వహించబడును అని ఇట్టి లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సదావకాశాన్ని ప్రజలు మరియు కక్షిదారులు వినియోగించుకుని ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని మరియు ఇట్టి నేషనల్ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో జితేందర్ సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్బీ మరియు ఇన్సూరెన్సు స్టాండింగ్ కౌన్సిల్స్బీ చిట్ఫండ్స్ కౌన్సిల్స్బీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్బీ అడ్వకేట్స్బీ ప్యానల్ లాయర్స్బీ రిటైనర్ లాయర్స్ మరియు ఇతర న్యాయవాదులుబీ కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం.

**వినాయక చవితి సందర్భంగా స్తంభాలు, వైర్లు, పలు మ-రమ్మతులు. మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్బాబు**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:వినాయక చవితి పండగ, నిమజ్జనోత్సవం నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా స్తంభాల మార్పు, వైర్లు, ఇతర పలు మరమ్మతు పనులుచేపట్టనున్నందున మెదక్ పట్టణంలోని పిల్దిడ్డి, పాత గ్రంథాలయం, గర్ల్స్ హై స్కూల్ ప్రాంతం, కోలిగడ్డ, బుస్సగడ్డ, అరబ్గల్లీ, ఖిల్లా ప్రాంతంతో పాటు హరిత హోటల్ తదితర ప్రాంతాల పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని , పట్టణ ఏఈ జావేద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువచ్చే సమయంలో నిర్వాహకులకు ముందస్తు జాగ్రత్తగా




ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా స్తంభాలు మార్చడంతో పాటు వైర్లు ఇతర పలు పనులు చేపట్టడం వల్ల శుక్రవారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ జావేద్ కోరారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఈ డి సి, క్యారిర్ గైడెన్స్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో స్కిల్స్ అకాడమీ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ లైవ్లీ వుడ్ వారి సహకారంతో ఉద్యమిత్వ నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన మహేందర్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ఆయా ఆయా రంగానికి సంబంధించి నైపుణ్యాలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని తెలిపినారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వము యువతలో నైపుణ్యాలను పెంపొందించుటకు స్కిల్ ఇండియాను ఆవిష్కరింప చేయుటకు కేంద్ర ప్రభుత్వ నైపుణ్య మరియు ఉద్యమిత్వ మంత్రిత్వ శాఖ అనేక కార్యక్రమాలను రూపొందించి అమలుపరుస్తున్నదని అటువంటి వాటిలో స్కిల్స్ అకాడమీ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ లైవ్లివుడ్స్ ఒకటని ఈ కార్యక్రమము ద్వారా విద్యార్థులు నైపుణ్యాల యొక్క ప్రాధాన్యతను తెలుసుకొని వాటిని పెంపొందించుటకు కృషి చేసినప్పుడే సమాజంలో ఉన్నత స్థాయిలో రాణించగలుగుతామని తెలిపినారు. అనంతరం కళాశాల ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రత్న ప్రసాద్ యువతలో నైపుణ్యాల యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో సాఫెల్ తరఫున మహమ్మద్ హుస్సేన్, ఈడీసీ కన్వీనర్ సంగీత, అధ్యాపకులు జ్యోతి, ఉమామహేశ్వరి, డాక్టర్ జగదీశ్వర్, వీరేందర్, రవీందర్, డాక్టర్ సదయకుమార్ ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:ఈ నెల 17 వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లను పక్కాగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న జరగబోయే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 17వ తేదీన మన జిల్లా లో జరిగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కే .కేశవరావు, (అడ్వైజర్ టు గవర్నమెంట్) రానున్నట్లు తెలిపారు. ఆ రోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. అలాగే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం , ముఖ్యఅతిథి సందేశం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు కార్యక్రమాలు ఉంటాయని అందుకు గాను మినట్ టూ మినట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ తయారు చేసుకొని తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# నగదురహిత చెల్లింపులపై ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అవగాహన కార్యక్రమం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వారి సహకారంతో నగదురైత చెల్లింపులకు సంబంధించి ఇంటర్న్షిప్ కై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసు రత్న ప్రసాద్ తెలిపినారు. ప్రస్తుతం ఆధునిక కాలమంతా నగదురైత చెల్లింపులుగా మారినదని వీటిపై ప్రత్యేకంగా తమ కళాశాలలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు వారి సహకారంతో ఇంటెన్షిప్ సదుపాయాన్ని విద్యార్థులకు కలగజేస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సంగారెడ్డి బ్రాంచ్ మేనేజర్ వెంకటరావు దార్ల గారు పేమెంట్స్ బ్యాంకింగ్, డిజిటల్ బ్యాంకింగ్, బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్, గ్రామీణ ప్రాంతాలలో పేమెంట్స్ బ్యాంకు యొక్క పాత్ర వంటి అంశాలపై అవగాహన కలిగించడమే కాక, వీటిపై ఇంటర్ షిప్ సదుపాయాన్ని విద్యార్థులకు కల్పిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ ఇంటెన్షిప్ మూడు నెలలుగా



ఉంటుందని తెలిపినారు . ఇంటర్ షిప్ పూర్తి చేసిన వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ తరఫున సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని ఇది విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ జోష్నా ఇతర ఎన్ఎస్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో గణనాదుడిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అన్నదానం అనంతరం ఘనంగా గణనాదుడిని నిమజ్జన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వ్యవస్థాపకుడు కొత్వల్ హరికృష్ణ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు హాజరైయ్యారు.



# 28 నుంచి మథురలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర(బృందావన్) లో జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమ-య్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం తెలిపారు. గురువారం హైదరాబాద్ లో వారు మీడియాతో మాట్లాడుతూ, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు మథుర(బృందావన్)లో జరగనున్న ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ ప్రతినిధులతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్ ల సమావేశం కూడా జరుగుతుందని, దీనికి కాన్ఫడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియ కౌన్సిల్ గా మార్పు, డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు యాభై మంది జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, వీరంతా ఈనెల 27న బయలుదేరి 28వ తేదీన సమావేశాలకు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ యర్రమిల్లి రామారావు పాల్గొన్నారు.

# పూడ్చిన శవానికి రీ- పోస్టుమార్టం

**మెదక్ జిల్లా కొల్చారం మండలంలో పూడ్చిన శవానికి రీ పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు.**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ఆగస్టు26 వతేదీన ఆరోగ్యంతో సుభాష్ సుమారు (50) ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందాడు. అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. తన భర్త సుభాష్ మృతి పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రీ పోస్టుమార్టం నిర్వహించాలని కొల్చారం పోలీస్ స్టేషన్ లో భార్య శోభన ఫిర్యాదు చేశారు. శోభన ఫిర్యాదు మేరకు మెదక్ రురల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, స్థానిక ఎస్ ఐ కేసు ఇన్విస్టగేషన్ ఆఫీసర్ మహమ్మద్ గౌస్ తహసీల్దార్ గాఫర్ మియా ఘటన స్థలికి చేరుకుని, తహసిల్దార్ గాఫర్ మియా పంచనామా నిర్వహించగా . ఫారెన్సిస్ వైద్య బృందం రీ పోస్టుమార్టం నిర్వహినట్లు స్థానిక ఎస్ ఐ ఇన్విస్టిగేష్ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు.




# హిందూ సేన యూత్ అసోసియేషన్ వారి గణనాధుని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు: కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ 115 డివిజన్ ముస్కిపెట్ కాలనీ లో హిందూ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల యానివర్సరీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ సేన యూత్ అసోసియేషన్ కమిటీ అన్నదాన కార్యక్రమం ఆహ్వానం మేరకు విగ్నేశ్వరుని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రవికాంత్, ప్రదిప్, సాయి, వాసు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచురికి నివాళి

రామన్నపేట, వాస్తవ తెలంగాణ : సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచురి మరణం భారత కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో ఢిల్లీ హాస్పిట్సలో మరణించిన ఏచురికి రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్లో చిత్రపటానికి మండల కమిటీ ఆధ్వర్యంలో జోహార్లు అర్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సిపిఎం పోరాటాలకు ఆకర్షితులై ఎస్. ఎఫ్. ఐ సంఘములో ఇందిరా గాంధీ విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎదిరించాడు. ఉత్తమ పార్లమెంటు సభ్యుడిగా అనేక సమస్యలపై మాట్లాడి రాజకీయాలకు అతీతంగా ప్రశంశలు పొందారు. సిపిఎం కి జాతీయ కార్యదర్శిగా భాద్యత తీసుకొని బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించరన్నారు. ఏచురి ఆశయ సాధనకు కార్యకర్తలు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వనం ఉపేందర్,నాయకులు బోయిని ఆనంద్, కల్లూరి నగేష్, కందుల



హనుమతు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు,మేడి గణేష్, అంబటి మల్లారెడ్డి, మెట్టు శ్రవణ్, మునికుంట్ల లెనిన్, గుండాల బిక్షం, మల్లేశం, ఆముద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

రామన్నపేట, వాస్తవ తెలంగాణ: చౌటుప్పల డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై ఫిర్యాదు మేరకు %ఎ%రామన్నపేట మండలం లో పిడి ఎస్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బంది తో రామన్నపేట గ్రామ శివారులో ఉండగా అందజ ఉదయం 11.00 గంటల సమయం లో దుబ్బాక గ్రామం నుండి రామన్నపేటకు వస్తున్న మహీంద్ర సుప్రో %చీశీ. ూ 08 ఖ+% 6710 గల వాహనాన్ని తనికి చేయగా అందులో 32 తెల్లని బస్తాలు అవి అందాజ 20 క్వింటల %ూణూ% బియ్యం కలదు. ఇట్టివాహనంలో ఉన్న వారి వివరాలు తెలుసుకొనగా జట్రోతు శ్రీకాంత్ %ూ/శీ% గోల్య, కుంసోడు నాగులు %ూ/శీ% రవీందర్ నివాసం పచ్చర్ల బోడు తండా, బోనగిరి మండలం అని తెలిపినారని, వెంటనే ఫిర్యాది ఇద్దరి పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అట్టి బియ్యంను మరియు వాహనం ను స్వాదినం చేసుకొని పి ఎస్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్ఐ మల్లయ్య తెలిపారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794